## క్లుప్తంగా

### ప్రమాదకరంగా మోడువారిన చెట్టు



నిజాంసాగర్: బాన్సువాడ–ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పక్కనే ఒక భారీ వృక్షం ఎండి పోయి ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు కుప్పకూలు తుందోనని రహదారి వెంట వెళ్లే వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలుగా ఎండిపోయిన చెట్టు నుంచి కొమ్మలు విరిగి కిందపడుతున్నాయి. ప్రమాదం జరగక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



పిట్లం: ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని హెడ్ కానిస్టేబుల్ సాయాగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ఓంకార్, కాశగౌడ్, మసూద్, నాగరాజ్ పాల్గొన్నారు.

### పద్మశాలి భవన నిర్మాణానికి భూమి పూజ



నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో బుధవారం జెడ్పీటీసీ స్వరూప పద్మశాలి భవనం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.10 లక్షలతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### అంబేడ్కర్ భవన నిర్మాణ పనులు ప్రారంభం



బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో బుధవారం స్థానికులు భూమిపూజ చేసి అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంఘం నాయకులు సాయిబాబ, భాస్కర్, రవీందర్, సుధాకర్, సాయిప్రసాద్, కాశీరాం, సాయిలు, శ్రీనివాస్, గంగారాం, విఠల్ రాజు పాల్గొన్నారు.

### చేతికి అందే ఎత్తులో వైర్లు



పెద్దకొడప్‌గల్: పంట పొలాల వద్ద చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన జొన్న పంట పొలంలో వేలాడుతున్న వైర్లను సరిచేయాలని రైతులు కోరుతున్నా విద్యుత్ అధికారులు స్పందించడం లేదని పలువురు రైతులు వెల్లడించారు.

### ఆలయానికి నోట్ల కౌంటింగ్ యంత్రం



భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వరం ఆలయానికి రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎర్రం రాంబాబు, మంజుల దంపతులు, వారి కుమారుడు వివేక్ నోట్ల కౌంటింగ్ యంత్రాన్ని ఆలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్, పూజారులు సిద్ధగిరిశర్మ, రాజేశ్వరశర్మ పాల్గొన్నారు.

# ఉగాది సంబురం



భిక్కనూరులో ఎడ్లబండ్ల ప్రదర్శనలో పాల్గొన్న రైతులు, నాయకులు



కామారెడ్డిలో జెండా ఊపి ఎడ్ల ప్రదర్శనను ప్రారంభిస్తున్న విప్ గంప గోవర్ధన్



చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద కోలాహలంగా ఎడ్లబండ్ల ప్రదర్శన

- పలుచోట్ల పంచాంగ పఠనం
- ఆకట్టుకున్న జడకొప్పు ఆట

సాక్షి, నెట్‌వర్క్: ఉగాది పండు సందర్భంగా ప్రముఖ ఆలయాల్లో పండితులు పంచాంగ పఠనం నిర్వహించారు. కామారెడ్డి ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ లలితా త్రిపుర సుందరి సహిత శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కామారెడ్డికి చెందిన పండితుడు కాచాపురం నందీశ్వరశర్మ, టీటీడీ సమన్వయకర్త సీతారామచంద్రమూర్తి పంచాంగం చదివారు. షడ్రుచులతో తయారు చేసిన పచ్చడిని ఎలు చోట్ల పంపిణీ చేశారు. రైతులు ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లతో ఊరేగింపుగా వెళ్లి ఆలయాల చుట్టూ ప్రదర్శించారు. గ్రామదేవతల ప్రదక్షిణల కోసం ఎడ్లబండ్లకు గిరాకీ ఏర్పడింది. ఎడ్లబండ్ల కోసం కొందరు రూ. 5 వేలు చెల్లించారు. మరికొందరు రైతులు చేసేది ఏమీ లేక భిక్కనూరు మండలం జంగంపల్లి, లక్ష్మీదేవునిపల్లి తదితర గ్రామాల్లో ట్రాక్టర్లతో ఆలయాల చుట్టు ప్రదక్షిణలు చేయించారు. నిజాంసాగర్ మండలం నర్వ, కొమలంచ, తెల్గాపూర్, మాగి గ్రామాల్లోని ముదిరాజ్ కులస్థులు జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన జడకొప్పు ఆకట్టుకుంది. ఉగాది సందర్భంగా బాన్సువాడలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జగద్గురు నరేంద్ర చార్య పాదుకలతో ర్యాలీ నిర్వహించారు.



అడ్లూర్‌లో జడకొప్పు వేస్తున్న దృశ్యం



గోపాల్‌పేటలో..



అడ్లూర్‌ఎల్లారెడ్డిలో జడకొప్పు ఆడుతూ..



కామారెడ్డిలో ప్రదర్శనగా వెళ్తున్న ఎడ్లబండి



లింగంపేటలో జాతరకు తరలివచ్చిన భక్తులు



నర్వలో జెండాను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు



రామారెడ్డిలో..



లింగాపూర్‌లో ఎడ్లబండ్ల ప్రదర్శన..



కొమలంచలో ట్రాక్టర్ల ప్రదర్శన..



బాన్సువాడలో ఉగాది పచ్చడి పంపిణీ..



దోమకొండలో విద్యుత్ దీపాలతో ఎడ్లబండి..



లింగారెడ్డిపేటలో బోనాలతో వెళ్తున్న భక్తులు



ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే



నస్రుల్లాబాద్‌లో ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



హసన్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద పచ్చడి తీసుకుంటున్న గ్రామస్తులు

## ముదిరాజ్‌లు ఐకమత్యంతో ఉండాలి

బాన్సువాడ రూరల్: ముదిరాజ్ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని బోర్లం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంద సాయిలు సూచించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని ముదిరాజ్ సంఘ భవనం వద్ద ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. టేకుల రమేష్, గంగారాం, కాదిరెడ్డి రమేష్, నర్సింలు, గంగాధర్, గోపాల్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

పిట్లం: మండలంలోని ధర్మారం, అన్నారం, గొద్మెగాం, అల్లాపూర్ తదితర గ్రామాలలో బుధవారం ముదిరాజ్ సంఘ సభ్యులు ముదిరాజ్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ చేపట్టినట్లు తెలిపారు.



బోర్లంలో జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

## ఆధ్యాత్మికం

### ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



రామారెడ్డి: ప్రముఖ పురాతన పుణ్యక్షేత్రం శ్రీ సీతా రామచంద్రస్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు బుధవారం పల్లకి సేవతో అంకురార్పణ చేశారు. 30న శ్రీరామ నవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉస్కే సాయిలు తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీ గరుడసేవ, 3న పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం, 5న రథోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 8న నిర్వహించే ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని సర్పంచ్ సంజీవ్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, సుంకోజీ గంగాధర్, భూపతి శ్రీనివాస్ ,శ్రీకాంత్ ,ఎర్ర శ్రీకాంత్ ,కుమ్మరి నారాయణ పాల్గొన్నారు

### శివలింగానికి వెండి తొడుగు బహూకరణ

బాన్సువాడ టౌన్: పట్టణంలోని పాత బాన్సువాడ సంగమేశ్వర చౌరస్తాలో ఉన్న శివాలయంలోని లింగానికి విక్రమ్‌రెడ్డి, రత్నారెడ్డి దంపతులు ఒక కిలో 400 గ్రాముల శివుడి తొడుగును బహుకరించారు.

### పోచమ్మకు పట్టు వస్త్రాలు



ఎల్లారెడ్డి: ఉగాది పండగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ దంపతులు ముత్యాల పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ఎడ్లబండ్ల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### హనుమాన్ ఆలయంలో పూజలు



నాగిరెడ్డిపేట: మండలంలోని గోపాల్‌పేట హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామాలలో జెండావిష్కరణ కార్యక్రమం చేపట్టారు.

### ఇత్తడి దీపాల వితరణ

భిక్కనూరు:మండలంలోని తిప్పాపూర్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు సిద్దరాంరెడ్డి, సూర్యప్రభ దపంతులు ఇత్తడి దీపాలను అందజేశారు. ఆలయ పాలక మండలి చైర్మన్ తాటిపల్లి సిద్దరాములు, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు ద్యావరి సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, వీడీసీ అధ్యక్షుడు మంద నాగరాజు, ఆలయ పూజారి రంగచారి పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నాగిరెడ్డిపేట: ముదిరాజ సంఘం ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట శివారులో బుధవారం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులతో పాటు వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

### 1న మహా మండల పూజ



బాన్సువాడ టౌన్: పట్టణంలో వచ్చే నెల 1న నిర్వహించనున్న హనుమాన్ మండల పూజ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం సరస్వతి ఆలయం ధర్మకర్త శంభూరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామిజీ, తపస్వీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్, చేర్యాల స్వామి మంగళగిరి నరసింహామూర్తి హాజరవుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, హనుమాన్ మాలదారులు దత్తు, గాండ్ల ఉమ మహేష్, సాయికుమార్, నగేష్, శంకర్‌గౌడ్, మారుతి, మధుసుధన్‌రెడ్డి, రాజ్‌గుప్త పాల్గొన్నారు.

## సమాచారం..

### నేడు కుస్తీ పోటీలు

నస్రుల్లాబాద్: మండల కేంద్రమైన నస్రుల్లాబాద్‌లో గురువారం కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షుడు కంది మల్లేష్ తెలిపారు. పోటీల్లో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి మల్ల యోధులు పాల్గొంటారని పేర్కొన్నారు.

### సేవాలాల్ మండల దీక్ష..

లింగంపేట: మండలంలోని ముంబోజీపేట తండాలో గురువారం సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద మండల దీక్ష చేపట్టనున్నట్లు తండాకు చెందిన వారు తెలిపారు. కార్యక్రమానికి లింగంపేట మండలంతో పాటు గాంధారి, తాడ్వాయి, ఎల్లారెడ్డి తదితర మండలాలకు చెందిన వారు హాజరవుతారని వెల్లడించారు.

### రేపు మండల సమావేశం

ఎల్లారెడ్డిరూరల్: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నారాయణ తెలిపారు. అధికారులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

### తైబజార్ వేలం..

నాగిరెడ్డిపేట: గోపాల్‌పేట పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తైబజార్‌కు వేలంపాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ వంజరి సునీత, పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనాలన్నారు.

## కార్యవర్గం ఎన్నిక



భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామ పెరిక సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పనాస నరేషు, ఉపాధ్యాక్షుడిగా పనాస రాజు, ప్రధాన కార్యదర్శిగా పిన్నం రాజలింగం, కోశాధికారిగా పనాస భూమేషు ఎన్నికయ్యారు.

## ఆరోపణలు చేస్తే ఊరుకోం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



బీర్కూర్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ టౌన్: స్థాయిని మరిచి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీపై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలేక్ హెచ్చరించారు. బుధవారం బాన్సువాడలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలే పోతున్నారని పేర్కొన్నారు.రాజకీయంగా ఎదుర్కోలేని బీఆర్ఎస్ నేతలు చిల్లర రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు మంత్రి గణేష్, అలిబిన్‌అబ్దుల్లా,మధుసుదన్‌రెడ్డి, గుడాల నగేష్, శహాబ్,గొల్ల వెంకటి,శ్రీనివాస్,వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్(బీర్కూర్): పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బాన్సువాడలో చేపట్టిన యాత్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, స్థానిక నేతల గురించి వాస్తవాలు మాట్లాడితే బీఆర్ఎస్ నేతలకు ఉలుకు పాటు ఎందుకని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిన శంకర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకే ఇచ్చామని చెబుతున్న బీఆర్ఎస్ నేతలు బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు రాములు, సొసైటీ గంగారాం, పిరయ్య, గంగారాం, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ల పనుల ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్



జుక్కల్ మండలం పెద్ద ఎడ్గి గ్రామంలో..

బీబీపేట: మండలంలోని జనగామ గ్రామంలో బుధవారం సీసీ రోడ్లు, మజీద్ ప్రహరీ గోడ తదితర నిర్మాణ పనులను జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, సర్పంచ్ పాత రాజు, ఉప సర్పంచ్ గజ్జెల ఎల్లం, మట్ట శ్రీనివాస్, ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్ పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని నల్లమడుగు పెద్ద తండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఉప సర్పంచ్ పరందాములు, దేశ్యానాయక్, గన్యానాయక్, బాలాగౌడ్, మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలం పెద్ద ఎడ్గి గ్రామంలో సిమెంట్ రోడ్డుతో పాటు డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక నాయకులు ప్రారంభించారు.

## అర్హులకే డబుల్ బెడ్రూం ఇళ్లు

భిక్కనూరు: అర్హులైన పేదలకే డబుల్ బెడ్రూం ఇళ్లు వస్తాయని భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు అన్నారు. 'డబుల్ ఇళ్ల కోసం జోరుగా పైరవీలు' శీర్షికన సాక్షి దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఇళ్లు ఇప్పిస్తామని దళారులు మాటలకు మోసపోవద్దని సూచించారు.

## రహదారికి మోక్షం ఎప్పుడో?

రాజంపేట: మండలంలోని బస్వన్నపల్లి, ఆర్గోండ గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా మారాయి. ఆర్గోండ నుంచి కొండాపూర్ వరకు రెండు లేన్ల రహదారి వేయాల్సి ఉన్నా కాంట్రాక్టరు మూడేళ్ల కిందట పనులు అర్థాంతరంగా నిలిపివేశారు. దీంతో వాహదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రమైన పెద్దకొడప్‌గల్ జాతీయ రహదారి నుంచి బేగంపూర్ తండాకు వేళ్లే రోడ్డును బాగు చేయించాలని తండా వాసులు కోరుతున్నారు. రోడ్డు అధ్వానంగా ఉడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

